పోలవరం నిర్వాసితుల పాదయాత్రను జయప్రదం చేయండి : సిపిఎం

కెవిబిపురం : రాష్ట్రానికి ప్రాణాధారంగా భావించే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలని సిపిఎం చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు దాసరి జనార్ధన్ పిలుపునిచ్చారు. గురువారం పోలవరం నిర్వాసితుల పాదయాత్రను జయప్రదం చేద్దాం అంటూ ముద్రించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హార్ధికంగా, ఆర్థికంగా సహకారం అందించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగలాపురం నాగరాజు, గోవిందస్వామి, బాలయ్య, గురునాథం, నాగూరు పాల్గొన్నారు.

తిరుచానూరులో..

పాకాలలో..

పుత్తూరులో..

సామాన్యుడికి పెనుభారంగా విద్యుత్ ఛార్జీలు

ప్రజాశక్తి - తిరుచానూరు/ పుత్తూరు టౌన్/ పాకాల

ట్రూ అప్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, జిల్లా నాయకులు జయచంద్ర విమర్శించారు. గురువారం యోగిమల్లవరంలోని మగ్గాల కార్మికుల విద్యుత్ బిల్లులను వారు పరిశీలించారు. యూనిట్స్ ఛార్జి, ఎనర్జీ ఛార్జి, ఎలక్ట్రిసిటీ పన్నుల పేరుతో అధిక భారాన్ని మోపి సామాన్యులను తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడేస్తున్నారన్నారు. ఛార్జీల భారం తగ్గించకుంటే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుమన్, నీలకంఠం, బాలయ్య పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం నాయకులు ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. 28న డిఇ కార్యాలయం దగ్గ జరిగే ధర్నాలు విద్యుత్ వినియోగదారులు, పవర్‌లూమ్ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.విజయ్, శివ, రమేష్, కందుసామిరెడ్డి పాల్గొన్నారు.

పాకాలలో సిపిఎం సీనియర్ నాయకులు మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. యూనిట్ రెండు మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్‌ను బహిరంగ మార్కెట్లో 10-20 రూపాయలకు కొంటున్నారని, ఈ భారాన్ని వినియోగదారులపై వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్పొరేట్లకు లాభాలు పంచిపెడుతూ, సామాన్యులకు షాక్ ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేంద్రబాబు, హరిప్రకాష్, పి.రవి, రాజేంద్ర, విజయకుమార్, జాన్సన్ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను ప్రజలకు చేరువ చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతిటౌన్

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలకు వివరించి, అర్హులైన ప్రజలకి లబ్ధి చేకూర్చాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాలపై సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు అవగాహన కల్పించే కార్యక్రమం గురువారం తిరుపతి ఎస్వి యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్నిబాధ్యతగా తీసుకొని ప్రజలకు చేరువ చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని వివరిస్తూ రాష్ట్ర మొత్తం రాష్ట్ర ప్రభుత్వం రకరకాల పథకాలు ఇస్తున్నప్పటికీ పథకాల కి అవసరమైన అటువంటి రకరకాల సర్టిఫికెట్స్ ప్రజల దగ్గర ఉండకపోవడం వలన కొంతమంది పథకాలకు అర్హులై ఉండి కూడా లబ్ధి పొందలేక పోతున్నారని, ప్రతి మనిషికి, ప్రతి కుటుంబానికి అత్యంత ముఖ్యమైన సర్టిఫికెట్స్ అన్నీ కూడా ఉచితంగా ఇవ్వడం కోసం ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. ప్రధానంగా 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలై 1 నుంచి సచివాలయాల వారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నామని, వలంటీర్లతో పాటు సచివాలయాల సిబ్బంది ఈ నెల 24 నుంచే ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమం గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.డి.ఓ సుశీలా దేవి, తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సునీత, తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్ పాల్గొన్నారు.

అక్కగారిపేట నిర్వాసితులకు న్యాయం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - పెళ్లకూరు

మండలంలోని అక్క గారి పేటలో నిర్వాసితులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ రామయ్యకు నిర్వాసితులతో కలిసి వినతిపత్రం అందజేశారు. 71 జాతీయ రహదారి నిర్మాణంలో నెలబల్లి రెవెన్యూ కు సంబంధించి సర్వే నంబర్ 497 పరిహారము చెల్లింపులో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలన్నారు. సర్వేనంబర్ 497 నందు 10 ఎకరాల 70 సెంట్లు భూమిని 1981 వ సంవత్సరం 24 మంది పేద రైతులకు ఒక్కొక్కరికి 43 సెంట్లు భూమి వంతున డీకేటి పట్టాలు మంజూరు చేశారు, అయితే రెండేళ్ల క్రితం తమ భూమిలో 5 ఎకరాల 1 సెంటు భూమిని నేషనల్ హైవే కొరకు, 91 సెంట్లు సబ్ స్టేషన్కు, 1 ఎకరా 37 సెంట్లు జగనన్న కాలనీకి, భూ సేకరణ చేసి ప్రభుత్వం తీసుకుంది. పరిహారం చెల్లింపు విషయంలో తీవ్ర అవకతవకలు జరిగాయని ,లంచం ఇచ్చిన వారికి పూర్తి పరిహారం అందిందని. రెవిన్యూ అధికారులు సబ్ డివిజన్ కాలేదంటూ అందరికీ సమన్యాయం చేయలేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు పొలాలు కోల్పోయిన వారికి పరిహారము అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.పుల్లయ్య, నాయకులు ఎస్.ముకుంద, నిర్వాసితులు పాల్గొన్నారు.

శ్రీనివాసం వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

తిరుపతి అర్బన్ : శ్రీనివాసం ప్రధాన ద్వారం వద్ద ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మురళీ డిమాండు చేశారు. డ్రైనేజీ పొంగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. నిత్యం వేలాదిమంది యాత్రికులు శ్రీనివాసం కాంప్లెక్స్ లోకి వెళ్లాలన్నా బయటకు రావాలన్నా ఇబ్బందిగా మారిందని తెలిపారు.

కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలి

క్యాంపస్ : 'కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని' 1902కి ఫోన్ చేసి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని గురువారం యూనివర్సిటీ ఎన్ఎంఆర్, టైంస్కేల్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు నిర్వహించారు. ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర చేసిన సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఏకకాలంలో 'కాల్' చేసి చెప్పినట్లు యూనియన్ ఛైర్మన్ గండికోట నాగ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఎన్ఎంఆర్ ఉద్యోగుల కార్యదర్శి ఆముదాల చిరంజీవి, కోశాధికారి ప్రకాష్‌రెడ్డి, నాయకులు చిన్నబ్బ, శ్రీహరి, సిద్దయ్య పాల్గొన్నారు.

శ్రీ పల్లికొండేశ్వర స్వామి సేవలో దేవాదాయశాఖ జేసీ

నాగలాపురం : శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయాన్ని గురువారం దేవాదాయశాఖ తిరుపతి జాయింట్ కమిషనర్ కెవి సాగర్‌బాబు దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ మునిచంద్రశేఖర్‌రెడ్డి (బాలాజిరెడ్డి), కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేదమంత్రాలు నడుమ ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నిర్మించనున్న రథం షెడ్డు నిర్మాణం, వసతి గృహాల పనులను పర్యవేక్షించారు. పుష్కరిణి ప్లాన్, నిత్యన్నదాన సత్రాన్ని పర్యవేక్షించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు ఆనంద్, రాధాక్రిష్ణారెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన సిబ్బంది హరికృష్ణ, మణికంఠ పాల్గొన్నారు.

శ్రీనివాసమంగాపురంలో వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

క్యాంపస్ : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 24 నుంచి 26వ తేదీ వరకు జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలను పురస్కరించుకుని గురువారం వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉదయం 6 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా జూన్ 24న పెద్దశేష వాహనం, జూన్ 25న హనుమంత వాహనం, జూన్ 26న గరుడ వాహనంపై స్వామివారు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్ టి.వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

29 నుంచి చతుర్వేద హవనం నిర్వహణకు ఏర్పాట్లు

తిరుపతి సిటి : టిటిడి పరిపాలనా భవనంలోని మైదానంలో జూన్ 29 నుంచి జులై 5 వరకూ శ్రీశ్రీనివాస చతుర్వేద హవనం నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఈవో ఎవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ టిటిడి గతంలో శ్రీ శ్రీనివాస చతుర్వేద హవనం కార్యక్రమాన్ని విశాఖపట్నం, కోవూరులో నిర్వహించినట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్టాల నుండి 32 మంది రుత్వికులు ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు వీక్షించేందుకు వీలుగా ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఇఒలో సదాభార్గవి, వీరబ్రహ్మం, వేద విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి పాల్గొన్నారు.

ఇన్‌స్టంట్ కాఫీ తయారీ యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ సింగిల్ డెస్క్ విధానంలో అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన మంజూరు చేస్తూ గురువారం సిసిఎల్ ఫుడ్ అండ్ బెవరేజేస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం కువ్వకొల్లి గ్రామంలోని కాంటినెంటల్ కాఫీ పార్క్ లోని ఇన్స్టంట్ కాఫీ తయారీ యూనిట్ కు తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుంచి సిఎం జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో శిలాఫలకం శంఖుస్థాపన చేసినట్లు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ ఎం. గురుమూర్తి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సిఎం క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ప్లాంట్ నుండి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, కంపెనీ ప్రతినిధులు జీఎం రామారావు, ప్లాంట్ హెడ్ సెజ్ సూర్య అచ్యుత రావు, ప్లాంట్ హెడ్ సర్వేశ్వర రావు ఈఓయు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి, ఆర్డీఓ సూళ్లూరుపేట చంద్రముని, కువ్వకొల్లి సర్పంచ్ చంద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో కాంటినెంటల్ ఇన్స్టాంట్ కాఫీ ఫ్యాక్టరీ రూ.400 కోట్ల పెట్టుబడితో ఏటా 16వేల మెట్రిక్ టన్నుల తయారీ కెపాసిటీతో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారని, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇందులో 400 మందికి ఉద్యోగ కల్పన కానున్నదని తెలిపారు.

సర్వేపల్లిలో 'క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ' పరిశ్రమ ఆవిష్కరణ

తిరుపతి పార్లమెంట్ పరిధి సర్వేపల్లి నియోజకవర్గం ఇండస్ట్రియల్ పార్కులో రూ.610 కోట్ల పెట్టుబడితో 'క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ' పరిశ్రమను సిఎం జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో గురువారం ఆవిష్కరించారు. ఈ పరిశ్రమ ద్వారా రోజుకు 500 కిలోలీటర్ల బయో ఇథనాల్ తయారీ ఉప ఉత్పత్తిగా ఏడాదికి 64వేల టన్నుల కార్బన్‌డయాక్సైడ్, నాలుగువేల టన్నుల కార్బన్‌డయాక్సైడ్, నాలుగువేల టన్నుల డ్రైడ్ డిస్టిలరీ గ్రెయిన్స్ లక్ష్యంగా ప్లాంట్ నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. ఈ పరిశ్రమ వల్ల పరిసర ప్రాంతాల్లోని రెండు జిల్లాల రైతులకు ఉపయుక్తంగా ఉంటుందని ఎంపి గురుమూర్తి తెలిపారు. ముఖ్యంగా విరిగిన బియ్యం, రంగు మారిన బియ్యం, పాడైపోయిన బియ్యం నుంచి బయో ఇథనాల్ తయారీ చేస్తారని ఆయన అన్నారు. 500 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. అలాగే రూ.400 కోట్ల పెట్టుబడితో ఏటా 16వేల టన్నుల కెపాసిటీతో తిరుపతి జిల్లాలో కాంటినెంటిల్ కాఫీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నారని ప్రత్యక్షంగా, పరోక్షంగా 400 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, వ్యవసాయం, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

'వెంకటగిరి'ని సమగ్ర అభివృద్ధి చేస్తా

వరాలు జల్లు కురిపించిన లోకేష్

ప్రజాశక్తి-వెంకటగిరి

తెలుగుదేశం ప్రభుత్వంలోనే అధికారంలోకి రాగానే వెంకటగిరి ప్రాంతాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తానని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. గురువారం యువగళం పాదయాత్ర వెంకటగిరి పట్టణంలో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత తమ పార్టీకే దక్కిందన్నారు. పేదలకు టిడ్కో ఇళ్ళు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్మించినట్లు పేర్కొన్నారు. తాము ప్రారంభించిన ఆల్తూరుపాడు రిజర్వాయరును జగన్ ప్రభుత్వం ఆపి వేసినట్లు తెలియజేశారు. పార్టీ అధికారంలో రాగానే ఈప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందజేస్తామన్నారు. వెంకటగిరి, నాయుడుపేటకు వెళ్ళేదారిలో రైల్వే బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామన్నారు. వెంకటగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేస్తామన్నారు. క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. చేనేత కార్మికుల కష్టాలు తెలుసునని పట్టు, కలర్, యార్న్ సబ్సిడీ తిరిగి అందజేస్తామన్నారు. మగ్గం ఉన్న చేనేత కార్మికుడికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు.నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కుడి భుజం ఎల్‌కెఆర్ పోలీసుస్టేషనులో పంచాయితీల నుండి ఎర్రచందనం, ఇసుక, గ్రావెల్ దందాలు నడుపుతున్నారన్నారు. వెంకటగిరిలో ఆయనే డాన్ అని బజారు సెంటరులో 10కోట్లతో అక్రమంగా భవనం నిర్మించినట్లు విమర్శించారు. జగన్ వెంకటగిరికి ఇచ్చింది గుండు సున్నా అని, నియోజకవర్గాన్ని అభివద్ధి చెయ్యమని అడిగినందుకు ఆనం రామనారాయణ రెడ్డిని వేధించారన్నారు. వెంకటగిరికి నిధులు ఇవ్వమని అడిగినందుకు నిందలు వేశారన్నారు. సైకో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని ఆనంను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పుడు ఏకంగా ఆనం కుటుంబాన్ని అవమానపరుస్తూ వైసిపి నాయకులు మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు మస్తాన్‌యాదవ్, శ్రీకాళహస్తి తెలుగుదేశంపార్టీ నాయకులు బొజ్జల సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

'డయాబెటిస్'ను అశ్రద్ధ చేయొద్దు

మా ప్రత్యేకతలు:

1.బయోథీసియో మీటర్ (కాళ్ళలో స్పర్శను కనుగొనడానికి)
2.పెరిఫెరల్ వాస్కులర్ డాప్లర్ (కాళ్ళలో రక్త ప్రసరణను కనుగొనడానికి)
3.నైకో కార్డ్ రీడర్
4.ఆటో అనలైజర్(అన్ని రకాల రక్త పరీక్షలకై కంప్యూటరైజడ్ ల్యాబ్
5.12 లీడ్ 6 ఛానల్డ్ ఇసిజి, బెడ్డు సౌకర్యం కలదు.
6.డయాబెటిక్ ఫుట్‌కేర్ (కాలికి అయిన పుండ్లు, గాయాలు, తిమ్మర్లు, మంటలు, మేనేజ్‌మెంట్)
7.ఒబిసిటి అధిక బరువు, లైంగిక సమస్యలకు శస్త్ర చికిత్సలు చేయబడును.



డాక్టర్ వి.గంగిరెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి అర్బన్

ప్రతి రోజూ ఉదయాన్నే అర్ధగంట వ్యాయామం చేస్తే బిపి, షుగర్ నుంచి కొంత ఉపశమనం పొందవచ్చని ప్రముఖ డయోబెటీస్ డాక్టర్ గంగిరెడ్డి తెలిపారు. స్థానిక జిఆర్ హాస్పిటల్ రోడ్డులోని గంగిరెడ్డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రాంగణంలో 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ దశాబ్దానికి పైగా వైద్య రంగంలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వ్యాయామం వల్ల రక్తపోటు 10 పాయింట్లు తగ్గుతుందని తెలిపారు. మందులను అధిక మోతాదులో తీసుకోవలసిన అవసరం రాదన్నారు. వైద్య రంగంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం బిపి, షుగర్‌కు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయన మాటల్లో ...ఇటీవల కాలంలో బిపి, షుగర్ అనేది సర్వసాధారణమై పోయింది. బిపి నూటికి 90శాతం వంశపారపర్యంగా వచ్చే అవకాశం ఉంది. అందువల్ల 35 సంవత్సరాలు పైబడిన వారు ప్రతి 6 నెలలకు ఒకసారైనా డాక్టర్ దగ్గర పరీక్షలు చేయించుకోవాలి. మామూలుగా మనిషి శరీరంలో రక్తం నిర్ణీత వేగంతో ప్రవహిస్తుంది. ఈ ప్రవాహ వేగం పెరిగి గుండె, మెదడుపై ఒత్తిడి తెస్తుంది. దీన్నే రక్తపోటు లేక హైబిపి అంటారు. ఈ అధిక రక్తపోటు ముఖ్యంగా మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు, నిద్రలేకపోవడం, దురలవాట్లు, సరైన ఆహారం తీసుకోకపోవడమే కారణం. హైబిపి ఒక్కసారి వస్తే దాంతో సహజీవనం చేయాల్సిందే. దీన్ని అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. శాశ్వతంగా తగ్గించలేము. రోజూ వ్యాయామం, వాకింగ్ చేయడం ద్వారా రక్త నాళాలు సాఫీగా ఉంటాయి. దీని వలన 10 పాయింట్లు తగ్గుతుంది. బరువు ఎక్కువగా ఉన్నట్లయితే అదనపు బరువు తగ్గించుకోవాలి. సిగరేట్‌ల్లో ఉండే నికోటిన్ సూక్ష్మ రక్తనాళాల్లోకి చొచ్చుకుని పోతుంది. ఒక్క సిగరేట్ తాగితే 20 పాయింట్లు రక్తపోటు పెరుగుతుంది. మద్యం కూడా 2 పెగ్గులకు మించి తాగితే రక్తపోటు పెరుగుతుంది. మానసిక ఒత్తిడి రక్తపోటును మరింత పెంచుతుంది. ధ్యానం, దీర్ఘశ్వాస, వ్యాయామం చేసి ఒత్తిడిని తగ్గించుకోవాలి. మందులు కేవలం పక్షవాతం, గుండెపోటు వంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. బిపి, షుగర్ ఉన్నవారు డాక్టర్ సలహాను నిరంతరం పాటించాలన్నారు. సందేహాలుంటే ఈ నెంబరును 0877-2230966 సంప్రదించాలన్నారు.

ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

1. సాధ్యమైనంత వరకు ఉప్పు తగ్గించాలి.
2. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి పండ్లు, కూరగాయలు, కొవ్వు తక్కువగా ఉన్న పాల పదార్థాలు, పప్పుగింజలు, చేపలు బాగా తీసుకోవాలి.
3. పండ్లు పీచు ఉన్నవి ఎక్కువగా తీసుకోవాలి.

'పాత' పుస్తకాలే అయినా..

కొత్త ఆలోచనతో ముందుకు..!

- సచివాలయంలో పుస్తకాల సేకరణ
- పేద విద్యార్థులకు 'వైసిపి' చేయూత

మహిళ పోలీస్ మునిరాజమ్మకు పాత పాఠ్యాంశ పుస్తకాలను అందిస్తున్న స్థానికులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

పాత పుస్తకాలే అయినా... కొత్త ఆలోచనతో ముందుకెళుతున్నారు వైసిపి నేత వసంతు అశోక్‌కుమార్‌రెడ్డి.. గ్రామపంచాయతీ పరిధిలోని నిరుపేద విద్యార్థులు పుస్తకాల కోసం నగదు వెచ్చించకుండా 1వ తరగతి నుండి 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు స్వచ్ఛందంగా సచివాలయంలో మహిళా పోలీస్ వద్ద పాత పుస్తకాలను చేరిస్తే వాటిని పేద విద్యార్థులు తీసుకెళ్లేలా నూతన అధ్యయనానికి శ్రీకారం చుట్టారు మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, పంచాయితీ ఇంచార్జి వసంతు అశోక్ కుమార్ రెడ్డి. నేడు పాఠశాలలు పున్న ప్రారంభం కావడంతో పాఠశాలల్లో పాఠ్యాంశ పుస్తకాల ధరలతో బెంబేలెత్తిపోతున్న నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఊరటగా ఈ నూతన ఆలోచన ఎంతగానో ఉపయోగంగా మారింది. గురువారం సచివాలయంలో 8సెట్ల పుస్తకాలతో ప్రారంభించిన ఈ నూతన ఆలోచనకు మంచి స్పందన లభించింది. 8 సెట్ల పుస్తకాలను అందుబాటులో ఉంచగా మధ్యాహ్నం సమయానికి 6 సెట్ల పుస్తకాలను నిరుపేద విద్యార్థులు వారి వివరాలను నమోదు చేసి పాఠ్యాంశ పుస్తకాలను తీసుకెళ్లారని ఉపసర్పంచ్ అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు సహకారం అందించడానికి మరింతగా శ్రమిస్తామని అశోక్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వైసీపీ ఇంచార్జి పీఎం. లక్ష్మీనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ భాషా, మహిళా పోలీస్ మునిరాజమ్మ పాల్గొన్నారు.

క్రమశిక్షణ + కృషి = విజయం

● పదోతరగతిలో విద్యార్థుల ప్రతిభ ● ఇంటర్‌లోనూ 96 శాతం ఫలితాలు ● పాఠశాలలో మెరుగైన అన్ని వసతులు ● సంప్రదాయ పద్ధతులపై ప్రత్యేక అవగాహన

ప్రజాశక్తి - కోట

విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పడంతోపాటు వారి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి.. ప్రిన్సిపల్ పర్యవేక్షణతో ఉత్తమ ఫలితాల దిశగా పయనిస్తోంది కోటలోని బీసీ గురుకుల పాఠశాల. సంప్రదాయ పద్ధతులు.. అన్ని మతాల పండుగలపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు. చదువుతోపాటు వివిధ కళలపై శిక్షణ ఇస్తూ పిల్లలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నారు.

కోటలోని గురుకుల పాఠశాలలో చుట్టుపక్కల విద్యార్థులు చదువులకు కొనసాగిస్తూ మంచి ఫలితాలను సాధిస్తున్నారు. ఉపాధ్యాయులు సైతం విశేష కృషి చేస్తున్నారు. ప్రిన్సిపల్ నారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను అందిస్తూ విద్యార్థుల బాగోగుల కోసం కృషి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవాలని.. ఇందుకోసం నిరంతరం కృషి చేయడమే తమ అంతర్గత లక్ష్యమంటున్నారు. కోట బీసీ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజ్‌లో చదివే విద్యార్థులకు ప్రధానంగా క్రమశిక్షణ నేర్పిస్తామని.. తమ పాఠశాలలో కులమతాలకు తేడాలు లేకుండా అన్ని సాంప్రదాయాల పద్ధతులను పాటిస్తూ పిల్లలకి అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్మస్ పండుగలను పరిచయం చేయడం, అలాగే హిందూ, ముస్లిం, క్రిస్మస్ పండుగలను గురించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విశిష్టతలను తెలియజేస్తూ విద్యార్థులు ఆనందించేలా పండుగ వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు. అలాగే 2022- 23 సంవత్సరంలో పదో తరగతి ఫలితాలలో కోట బీసీ గురుకుల పాఠశాల ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించింది. తమ పాఠశాలలో వసతి సౌకర్యాలు కొంత సమస్యగా ఉన్నప్పటికీ వాటన్నింటినీ అధికమించి సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత సాధించిగా..మొదటి సంవత్సరం విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధిస్తూ 470 మార్కులకు గాను మొత్తం 14 మంది విద్యార్థులు 400 మార్కులకుపైన విజయం సాధించడం గర్వకారణం అన్నారు. మార్కులు తక్కువ వచ్చినా వారికి మరింత చేయూతనిస్తూ ఇంప్రూవ్మెంట్ పరీక్షలకు ఇచ్చే ప్రత్యేకమైన పర్యవేక్షణతో విద్యార్థులు మెరుగైన ఫలితాలను తీసుకొస్తున్నారు. విద్యార్థులకు అధ్యాపక బృందం అందుబాటులో ఉండటం సంతోషదాయకం. అలాగే 2023-24 సంవత్సరం నుండి ప్రత్యేకంగా నవంబర్ నుండి ప్రత్యక్షంగా ఆన్లైన్ తరగతులు కాకుండా జేఈఈ, మెయిన్స్, నీట్ కోచింగ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలనే సదుద్దేశంతో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో రాత్రి 9 గంటల నుండి 10.30 గంటల మధ్య స్టడీ అవర్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. స్టడీ అవర్‌లో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రిన్సిపల్ నారాయణరావు కారిడార్‌లోనే ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేశారు. పీడీ జె.ప్రసాద్ కేవలం చదువు మాత్రమే కాకుండా ఆల్రౌండ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. 2022 -23లో అత్యధికంగా ఇంటర్ విద్యార్థులు 6 మంది జాతీయస్థాయి కుస్తీ పోటీలలో పాల్గొన్నారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులు ఎస్.సునీల్ (573) కెవి.రఘునాథ్ (572)లను ఎంపిక చేయడం జరిగింది. వివరాల కోసం ఫోన్‌నంబర్ 918624294308 ను సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

ట్రాక్టర్ ఢీకొని విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండల పరిధిలోని పూడి క్రాస్ రోడ్డు వద్ద గురువారం ట్రాక్టర్ స్కూటీని ఢీకొనడంతో విద్యార్థిని యమున (14) మృతిచెందింది. బ్రాహ్మణపట్టుకు చెందిన ప్రశాంతి కుమార్తె యమున తో స్కూటీలో వడమాలపేటకు ఖాళీ సిలిండర్‌తో వస్తుండగా పూడి క్రాస్ రోడ్డు వద్ద ఎస్.బి.ఆర్.పురం నుంచి మామిడి కాయలతో వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ప్రమాదంలో స్కూటీ వెనుక కూర్చొన్న యమున తలపై ట్రాక్టర్ ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందింది. యమున పత్తిపుత్తూరు ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. ప్రశాంతి తీవ్రంగా గాయపడింది. ఆమెను 108 లో తిరుపతి రుయాకు తీసుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

3 కిలోల గంజాయి స్వాధీనం

- ముద్దాయిలు రిమాండ్‌కు తరలింపు

ప్రజాశక్తి -గూడూరు : తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారి రాజేంద్ర ఆదేశాల మేరకు సెబ్ సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం గూడూరు పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న నాలుగు కేజీల గంజాయిని సెబ్ పోలీసులు మెరుపు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. గూడూరు సెబ్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి ఎ.రాజేంద్ర, గూడూరు అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌ఛార్జి విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సూర్య హేమలతని, వారి నుంచి నాలుగు కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ శేషమ్మ, హెచ్ సి ఎ. కిరణ్ సింగ్, వెంకటగిరి ఎస్సై ఎస్ గంగాధర్, హెచ్ సి మునిశేఖర్, ఈ సి ఎస్ ఎం. కష్ణ , ప్రసాద్, రవి, రమేష్, భాష , పుట్టయ్య, సెబ్ పోలీసులు,సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి-పాకాల: ఆగి ఉన్న ట్రాక్టర్‌ను కారు ఢీకొనడంతో ఏడుగురికి గాయాలు కాగా.. ఒకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన గురువారం మండలంలో జరిగింది. వివరాలిలా.. మామిడికాయల లోడ్డుతో దామలచెరువు వెళ్లేందుకు నేంద్రగుంట వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను పాకాల నుండి పెనుమూరు వైపుగా వెళుతున్న కారు ఢీకొంది. ప్రమాదంలో డ్రైవర్ ఈశ్వర్‌బాబు(50) తీవ్రంగా గాయపడ్డాడు. ఏడుగురు కూలీలకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108లో తిరుపతి రుయాకు తరలించారు. కారులోని కిరణ్(45) పరిస్థితి విషమంగా ఉంది. పాకాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గాలి భానుప్రకాష్‌కు సన్మానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, టిడిపి అభ్యర్థి గాలి భాను ప్రకాష్‌ను పుట్టినరోజు పురస్కరించుకొని తెలుగు యువత రాష్ట్ర కోఆర్డినేటర్ డిజి ధనపాల్, పుత్తూరు తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్ ఆధ్వర్యంలో ఆయన స్వగహంలో ఘనంగా సత్కరించారు. డిజి ధనపాల్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో నగరి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గాలి గోపీనాథ్, వేల్‌రెడ్డి, కుమార్, మోహన్ రాయల్, నటరాజ్, రాజేంద్ర, సాయి, ఢిల్లీ, శ్రీనివాసులు, సారథి, కోదండం పాల్గొన్నారు.

బీసీలపై వైసీపీ అకృత్యాలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: బీసీలపై వైసీపీ అకృత్యాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి పేర్కొన్నారు. గురువారం పుత్తూరు పట్టణంలోని బీసీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో అధికారుల తీరు మారాలని, నగరి నియోజకవర్గంలో ఆధార్‌కార్డు లేని వాళ్లకు ప్రోటోకాల్ పాటిస్తూ ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు, ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు నాయకుల మెప్పు కోసం ఆరాట పడుతున్నారన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గత నాలుగేళ్లలో సుమారు 26 మంది బీసీలను వైసీపీ రౌడీలు అత్యంత కిరాతకంగా, పాశవికంగా హత్య చేశారని.. వందలాది మందిపై తప్పుడు కేసులు పెట్టారని.. వేలాది మందిపై దాడులకు పాల్పడ్డారని వాపోయారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు దశాబ్దాలుగా అనుభవిస్తున్న రిజర్వేషన్‌ను రద్దుచేసి రాజకీయ అవకాశాలను బీసీలకు దూరం చేశారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అశోక్ రాధ, నగరి నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు శ్రీరామ్, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఏలుమలైరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలాజీరెడ్డి, 26వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి లక్ష్మీపతి, రాష్ట్ర వన్నెకుల సాధికార కమిటీ డైరెక్టర్ అయ్యప్ప, నియోజకవర్గ బీసీసెల్ ఉపాధ్యక్షులు ఇళయరాజా, టిడిపి వార్డు అధ్యక్షులు కాశీ, రాజా, వార్డు అధికార ప్రతినిధి చిరంజీవి, నాయకులు ఆర్.జి పాండు, సురేష్, కుప్పారెడ్డి పాల్గొన్నారు.

'లోకేష్ పాదయాత్ర విజయవంతం చేద్దాం'

ప్రజాశక్తి-దొరవారిసత్రం: సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేటలో ఈనెల 24, 25వ తేదీలలో జరుగనున్న నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శి, యువగళం పాదయాత్ర సూళ్లూరుపేట నియోజకవర్గం పరిశీలకులు ఈశ్వరవాక శివకోటి రెడ్డి అన్నారు. గురువారం దొరవారిసత్రం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు అందరూ కష్టపడి గ్రామాలకు వెళ్లి స్వచ్ఛందంగా వచ్చేవారికి ఆహ్వానం పలుకుతూ పాదయాత్రను, బహిరంగ సభను జయప్రదం చేసేందుకు కషి చేద్దామని కోరారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి విజేతమ్మ, మండల ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు జకరయ్య, మైనార్టీ నియోజకవర్గ సభ్యులు షబీర్, సర్పంచి మణి, మాజీ సర్పంచి కష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీలు ఉదయ్ కుమార్, కిషోర్, మండల నాయకులు రవినాయుడు, రవీంద్ర నాయుడు, కిషోర్ నాయుడు, ప్రసాద్‌నాయుడు, పురుషోత్తం, నాగేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు ఆరోగ్యకార్డులకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-క్యాంపస్: ఆరోగ్యకార్డులకు కొత్తగా అక్రిడేషన్ తీసుకున్నవారు, గతంలో హెల్త్ కార్డు తీసుకుని వున్న వారు రెన్యువల్ చేసుకోవడానికి అవకాశం ఉందని సమాచారశాఖ అధికార్లు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇంతకు మునుపు ఎన్నడూ హెల్త్ కార్డు తీసుకోని వారు కొత్తగా దరఖాస్తు కోసం ప్రతి సోమవారం, శుక్రవారం కార్యాలయ పని వేళల్లో జూలై 2023 లోపు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో దగ్గర వుండి ఆన్ లైన్ చేసుకోవాలి . మీతో పాటు మీ కుటుంబ సభ్యులను హెల్త్ కార్డుకు దరఖాస్తు చేస్తే వారి ఆదార్ నెంబర్ కు లింక్ అయిన మొబైల్ తీసుకురావాలని, దరఖాస్తు సమయంలో ఓ టి పి లు వస్తుంటాయని, వాటిని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ వెబ్ లో అప్ డేట్ చేయాల్సి వుంటుంది. పాత రెన్యువల్ , కొత్త కార్డులకు చలానా రూ.1250 గత ఏప్రిల్ 14 వతేదీ పైన చెల్లించినవి అయి వుండాలి వివరాలకు : 94900 64304 ఫోన్ చేయాలన్నారు.

పుష్కరిణి నిర్మాణానికి రూ.4 లక్షలు విరాళం

ప్రజాశక్తి-చిట్టమూరు: మల్లాంలోని వల్లీదేవసేన సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుష్కరణి నిర్మాణ పనులకు నెల్లూరుకు చెందిన శ్రీని వాసులు, ప్రభావతి విశ్రాంత ఉపాధ్యాయ దంపతులు గురువారం రూ.4 లక్షలు వితరణగా అందించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దలు దువ్వూరు శేషురెడ్డి, మల్లాం ఆలయ కమిటీ సభ్యులు పార్థసారధిరెడ్డి, స్వామి సేవకులు భాస్కర్ రెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బరామయ్య, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

సైనిక్ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-క్యాంపస్: జాతీయ స్థాయిలో 2023-2024 విద్యా సంవత్సరానికి 29 ఏప్రిల్ 2023 జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. కే.హర్షిత్, బీ.చందు ప్రజ్వల్, జీ.కార్తీకద్యుతి, బీ.హేమంత్ కుమార్, పీ.జ్ఞానేంద్రరెడ్డి, ఎం.తీర్ధ, టి.పీ.రాజ్ ప్రియన్, జే.శసంక్, ప్రణీత్ తదితరులతో పాటు 42 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వ నాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యాసంస్థల అధినేత డా. యన్. విశ్వనాథ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి, కరస్పాండెంట్ యన్. తులసీ విశ్వనాథ్ లు విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ ఆసుపత్రికి దిండ్ల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ బండి ధనుంజయరెడ్డి దాతత్వంతో పేషంట్ల సౌకర్యార్థం 50 దిండ్లను పంపిణీ చేశారు. బండి ధనుంజయరెడ్డి మాట్లాడుతూ గూడూరు ప్రభుత్వాసుపత్రిలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని.. ఇకపై పేషంట్ల సౌకర్యార్థం క్లబ్ తరపున సహాయ కార్యక్రమాలు చేపడుతామని తెలియజేశారు. కార్యక్రమంలో డీఆర్ యూసీసీ మెంబర్ మయూరి శ్యామ్ యాదవ్, వాసు గౌడ్, హరినాథ్ రెడ్డి, వెంకటేశ్వరనాయుడు, ఆసుపత్రి సూపరింటెండెంట్ షారీనా, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

- గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-గూడూరు: వైద్యులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని.. ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని.. వైద్య పరీక్షల కోసం హాస్పిటల్‌కి వచ్చే రోగులతో డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్ సూచించారు. గురువారం ఆయన గూడూరు ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులపై సిబ్బంది దురుసుగా ప్రవర్తించకూడదని.. రోగులను గౌరవించాలని.. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విధినిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు, సిబ్బందిని ప్రజలు దేవుళ్లతో సమానంగా చూస్తారని.. వారి నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని.. వైద్యులు, సిబ్బంది పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహించినా.. రోగులపై దురుసుగా ప్రవర్తించినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ షేక్ షరిన, సిబ్బంది పాల్గొన్నారు.

'మీ భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారంటీ'



ప్రజాశక్తి -తిరుపతి అర్బన్: ఒక్క అవకాశం ఇస్తే అభివద్ధికి అర్థం చెబుతానని.. మీ భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారంటీ అని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నిండు మనసుతో ఆశీర్వాదించాలని కోరారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని, దుష్టశక్తులు పాలన నుంచి ప్రజలను కాపాడుకుంటానని పులివర్తి నాని పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' 34వ రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. పులివర్తి నాని సమస్యలు సేకరిస్తూ భరోసా కల్పిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు వేదికగా భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో తెలుగుదేశం ప్రకటించిన మినీ మేనిఫెస్టో జగన్ రెడ్డి దుష్టపాలనకు ముగింపు పలకబోతోందన్నారు. సంక్షేమం ప్రారంభమైందే నందమూరి తారకరామారావు, తెలుగుదేశం పార్టీతోనని... చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక సంక్షేమాన్ని మరింత పెంచి అభివృద్ధిని జత చేశారని చెప్పారు. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్లపై వర్షపునీరు ఇంకిపోయేలా చేయండి

తిరుపతి టౌన్ : తక్కువ ఖర్చు, ఉష్ణోగ్రతను తగ్గించి, భూమిలోకి నీరు వెంటనే ఇంకిపోయెలా నూతన టెక్నాలజీతో నగరంలో రోడ్లు ఏర్పాటు చేసేందుకు తిరుపతి ఐ.ఐ.టి ప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ హరిత సమీక్షించారు. గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఐ ఐ టి ప్రతినిధులతో కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా తిరుపతి ఐ ఐ టి నుండి వచ్చిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కష్ణ ప్రపూర్ణ బిలిగిరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. నూతన టెక్నాలజీ తో ఏర్పాటు చేసే రోడ్లు తక్కువ ఖర్చుతో పూర్తి చేయవచ్చునని తెలిపారు. అలాగే రోడ్డుపైన పడ్డ వర్షపు నీరు వెంటనే భూమిలోకి ఇంకి పోతుంది. మామూలు రోడ్ల కన్నా 20శాతం ఉష్ణోగ్రత తగ్గుతుందని తెలిపారు. ఎక్కువ కాలం మన్నిక ఉంటుందని తెలిపారు. ట్రైల్ రన్ గా నగరంలో ఒక రోడ్డు ఏర్పాటు చేసి పరిశీలిస్తామని కమిషనర్ అధికారులకు తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి.సి.పి.శ్రీనివాసులు రెడ్డి, ఏ సి పి. బాల సుబ్రమణ్యం, డి. ఈ.లు ఉన్నారు.

ఆయుర్వేద విజ్ఞానమే మానవుని ఆరోగ్యం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో పుర ప్రజల ఆరోగ్య నిమిత్తం గురువారం నుంచి నెలరోజుల పాటు ఆయుర్వేదంలో చెప్పబడి నటువంటి " స్వస్థ వత్తము " అను అంశంపై ఆరోగ్య జీవన విధానం గురించి కార్యక్రమం ప్రారంభ సమావేశం వేద విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉప కులపతులు ఆచార్య రాణి సదాశివమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డా.మురళీకష్ణ హాజరయ్యారు. ఉప కులపతులు మాట్లాడుతూ మానవుడు బాహ్య సౌందర్యానికి ఇచ్చిన ప్రాధాన్యత అంతః కరణములకు ఇవ్వడం లేదని అన్నారు. డా.మురళీకష్ణ మాట్లాడుతూ మానవుని శరీరంలోని ప్రతి అవయవం చాలా విలువైందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.వి రాధేశ్యమ్, కోఆర్డినేటర్ డాక్టర్ చిరంజీవి, వేదవిభాగ డీన్ డా. ఫనియాజులు, పీఆర్వో డాక్టర్ టి. బ్రహ్మాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాళహస్తి వారి కోర్టులో

I.A.No. 767 / 2022
O.S. No. 303 / 2022

BETWEEN:
Pappu Munikrishna Reddy .... Plaintiff
And
Nainaru Tirumala ......Defendent

నోటీసు / సమన్లు

పై దావా 303/2022లో వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మరియు ప్రతివాది యొక్క స్థిరాస్థి భూములను ముందస్తు జప్తు చేయమని కోరుతూ I.A.No. 767 / 2022 లో పిటిషన్ దావా వేసి ఉన్నారు. దావా సమన్లు, ముందస్తు జప్తు నోటీసులు ప్రతివాదికి అనేకసార్లు కోర్టువారు జారీ చేసినప్పటికి అందుకో నందున దినపత్రిక ద్వారా ప్రత్యామ్నమ మార్గంగా జారీ చేసి వున్నారు. తదుపరి వాయిదా 05.07.2023 కావున వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేవణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
ఇ. భక్తవత్సల నాయుడు, B.Com., B.L.,
వాది/పిటిషనరు తరపు న్యాయవాది

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: SRIKALAHASTI
I.A. No. 421 / 2022
O.S. No. 13 / 2021

Maheswari and another .... Petitioners
I. Mahitha ......Respondent

Notice to the Respondent

To
I. Mahitha,
W/o P. Madhusudhan Reddy
D.No. 1-326, Chennai Road,
Srikalahasti Town.

పై కనిన పిటిషనర్లు తమకు రావలసిన చూపుడు అడుమాన బాకీ వసూలు నిమిత్తము మీపై దావాను దాఖలు చేసి 09.03.2023 తేదిన ప్రిలిమినరి డిక్రి పొందియున్నారు. సదరు డిక్రి బాకీ చెల్లించక పోవడంతో పిటిషనర్లు సదరు ఫైనల్ డిక్రి పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు విషయాన్ని కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సదరు పిటిషన్‌ని మీ హాజరు నిమిత్తం 03.07.2023 తేదిన వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదిన ఉదయం 10.30 గంటకు స్వయముగా కాని వకీలు ద్వారా కాని హాజరై అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనిచో కేసుని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

ఇట్లు,
K. B. Nagaraja
P. Muni Reddy,
P. Bhaskar,
Advocate for Petitioners

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR
I.P. No. 18 of 2022

BETWEEN:-
K. Sudhakar, S/o K. Payani Reddy,
D.No- 7-19, Venugopal Puram Village, Thaduku Post, Puttur Mandal, Tirupati Dist.
..... Petitioner / Debter
And:-
K. Ramesh & others .....Respondents / Creditors

NOTICE TO RESPONDENTS, No'S : 15, 17, 46, 48, 62 & 68

1. R15. K. Bhargavi, W/o K. Sudhakar, Hindu, aged about 29 years, residing at D.No. 7-19, Venugopal Puram Village, T.R. Kandriga Post, Puttur Mandal, Tirupati Dist.
2. R17. M. Siddhaiah Raju, S/o M.A. Raju, Hindu aged about 50 years, Aadhar No. Not Known, residing at D.No.2-123, Thimmaraju Village, Puttur Post & Mandal, Tirupati Dist.
3. R46. K. Manjula, W/o. K. Munirathna, Hindu aged about 40 years, Aadhar No. 4638 8745 4490 residing at D.No.14-570, Panchali Nagar, Renigunta Post & Mandal, Tirupati Dist.
4. R48. J. Leelavathi, W/o. J. Leela Krishna, Hindu aged about 40 years, Aadhar No. Not Known, residing at D.No.1-29, Yalamandyam Village, Pillapallem Post, Renigunta Mandal, Tirupati Dist.
5. R62. Ramyasree, W/o. Not Known, Hindu aged about 40 years, Aadhar No. Not Known, residing at D.No.1-175, Pillapallem Village & Post, Renigunta Mandal, Tirupati Dist.
6. R68. D. Venkatamma, W/o. D. Venkatesh, Hindu aged about 40 years, Aadhar No. Not Known, residing at D.No.1-81,Thirumanyam Village Vadamalapeta Post & Mandal, Tirupati Dist.

Within the jurisdiction of this Hon'ble Court

The Petitioner filed a Petition against you R15, R17, R46, R48, R62, R68, to declare the Petition as insolvents, the above Insolvence Petition is posted for your appearance before this Hon'ble Court on 24-07-2023. In Person are through your advocate at about 10.30 a.m and file your ojection if any otherwise the matter will be decided Ex-Party.

Date of Hearing : 27-07-2023.

SRI K. MURALI REDDY,
B.Com, M.A., M.B.A., L.L.M,
Advocate Puttur